క్లుప్తంగా

కులమతాలకు అతీతంగా జరుపుకోవాలి



పరకాల: ప్రతి పండుగను కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని సీఐ వెంకటరత్నం సూచించారు. గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో హిందు, ముస్లిం పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతి ఒక్క పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. గణపతి మండపాల వద్ద ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాలన్నారు. ఏవరైన వక్తులు అనుమానితంగా కనిపిస్తే వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, రవీందర్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



దొమ్మాటి బాపురావు

పరకాల: తెలంగాణ ఆర్‌ఎంపీ అండ్ పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా దొమ్మాటి బాపురావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని స్వర్ణగార్డెన్‌లో శనివారం జరిగిన తెలంగాణ ఆర్‌ఎంపీ అండ్ పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ మేరకు మండల అధ్యక్షుడుగా దొమ్మాటి బాపురావును ఏకగ్రీవంగా ఎన్నుకోగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా గడ్డం సర్వేష్, కోశాధికారిగా ఎం.డీ యాకుబ్‌ను ఎన్నుకున్నారు. ఆర్‌ఎంపీ, పీఎంపీల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషిచేస్తానని బాపురావు తెలిపారు.

ఆర్థికసాయం



ఐనవోలు: మండల కేంద్రానికి చెందిన బాల బోయిన అశోక్‌తేజ ఇటీవల మృతిచెందగా అతనితో కలిసి 2005–06లో పదోతరగతి చదువుకున్న బాల్యమిత్రులు చేయూతనిచ్చారు. శనివారం దశదిన కర్మకు హాజరై అశోక్‌తేజ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.28 వేల ఆర్థిక సాయం అందించారు. కుమారస్వామి, చంద్రశేఖర్, రఘురాజు, రాజు, అశోక్, శరత్, నవీన్, రాజు, వెంకటేష్, సంతోష్, సీహెచ్ రాజు, రఘు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



ఐనవోలు: మండలంలోని వనమాల కనపర్తి గ్రామానికి చెందిన రిపిక వర్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అరూరి రమేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అదే విధంగా కొండపర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుమారస్వామి తల్లి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



ఆత్మకూరు: పేదప్రజలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన సువర్ణ, పెద్దాపురం గ్రామానికి చెందిన లింగబాయి అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.4లక్షల 50వేల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఎల్‌ఓసీ పత్రాలను హైదరాబాద్‌లోని తన నివాసంలో శనివారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదప్రజలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని అన్నారు. పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి తదితరులు ఉన్నారు.

ఉద్యమించాలి

శాయంపేట : నేడు నిర్వహించనున్న విమోచన దినోత్సవాన్ని అధికారంగా నిర్వహించి అమరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ మండల నాయకుడు బత్తిని సదానందం పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దకోడెపాక రెవెన్యూ శివారులోని గుడిసెల ప్రాంతంలో శనివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించి పలు అంశాలపై మాట్లాడారు. విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు.

పౌరులకు వజ్రాయుధం ఓటుహక్కు

- ఓటుహక్కుపై విద్యార్థులకు అవగాహన

కమలాపూర్: ఓటు హక్కు భారతీయ పౌరుడి వజ్రాయుధమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి. సంపత్‌కుమార్ అన్నారు. 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని క్రమబద్ధమైన ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్యం (స్వీప్)పై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే మంచి నాయకుడు ఎన్నికై ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే వీలుంటుందన్నారు. తద్వారా దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర నిర్వహించినట్లు అవుతుందన్నారు. విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో 9 నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఎన్నికలపై, ఓటర్లకు చైతన్యం తీసుకొచ్చే విధంగా స్వీప్, ఈఎల్‌సీ అంశాలపై మండల స్థాయి నాటక, పద్య, గేయ రచన పోటీలు నిర్వహించారు. నాటక పోటీల్లో కేజీబీవీ పాఠశాల, ఎంజేపీ బాలికల పాఠశాలలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలువగా, పద్య, గేయ రచన పోటీల్లో ఒ.సుప్రియ (కేజీబీవీ), కె.వైష్ణవి (జెడ్పీహెచ్‌ఎస్ బాలికలు, కమలాపూర్) ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఈ నెల 19 వ తేదీల్లో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. మండల నోడల్ ఆఫీసర్ పుల్ల సంపత్, అశోక్‌కుమార్, విష్ణుమూర్తి, గంగాధర్, సువర్ణ, పీడబ్ల్యూసీ పవన్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

శాయంపేట : ప్రజాస్వామ్య మనుగడకు ఓటరు బాధ్యత కీలకమని మండల నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థులకు ఎస్వీఈఈపీ కార్యక్రమంలో భాగంగా స్కిట్, సాంగ్స్, పోయమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎండీ నజీర్ స్కిట్ పోటీల్లో ప్రతిభ కనబర్చి మొదటి బహుమతి సాధించినట్లు తెలిపారు. అదే విధంగా టీఎస్ డబ్ల్యూఆర్‌ఎస్ పాఠశాలకు చెందిన మృధులత అండ్ టీం సాంగ్స్, పోయమ్ పోటీల్లో ద్వితీయ బహుమతి, బాలికల పాఠశాలకు చెందిన సాయిప్రియ ద్వితీయ బహుమతిలు సాధించినట్లు తెలిపారు. ఈ నెల 19 వ తేదీన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సీతామాలక్ష్మి, కార్యక్రమం ఇన్‌చార్జ్ నర్సింగరావు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ధర్మసాగర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు శనివారం ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 ఏళ్లు నిండి యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం స్కిట్ గేయ, రచన పోటీలు నిర్వహించారు. స్కిట్ విభాగంలో నారాయణగిరి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో రాణించగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి వైశాలి గేయ రచనలో ప్రథమ స్థానంలో గెలుపొందారు. స్కిట్‌లో దేవునూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించగా, గేయ రచనలో ధర్మసాగర్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి అక్షయ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని నిర్వహకుడు రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జిలుగా పాఠశాల ఉపాధ్యాయురాలు సునీత, కళాశాల లెక్చరర్ కరుణాకర్‌రెడ్డి వ్యవహించారు. విజేతలకు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల నోడల్ అధికారి రాంధన్, బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఉమామహేశ్వర్‌రావు, బాలికల పాఠశాల హెచ్‌ఎం సుమాదేవి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డిలు సర్టిఫికెట్‌లు అందించారు. కళాశాల అధ్యాపక బృందం జ్యోతి, ప్రభాకర్, ఆజాం, మంజులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కమలాపూర్ : పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు



శాయంపేట : మాట్లాడుతున్న వెంకటేశ్వర్ రావు



ధర్మసాగర్ : సర్టిఫికెట్‌లు అందజేస్తున్న ఎంఈఓ

మట్టి విగ్రహాలను పూజించాలి



మట్టివినాయకులను తయారు చేసిన విద్యార్థులు

ఐనవోలు: వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి విగ్రహాలను పూజించి ప్రకృతిని కాపాడుకోవాలని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు శ్రీనివాస్‌రెడ్డి, చుంచుకాల లింగారావు విద్యార్థులకు సూచించారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం విద్యార్థులతో మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంలు మాట్లాడుతూ 10 రోజుల పాటు నిర్వహించే గణపతిపూజ, నవరాత్రుల సందర్భంగా చేసే కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి హాని కలిగిస్తున్నాయని అన్నారు. జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి పర్యావరణ హాని కలుగకుండా పండుగ జరుపుకోవచ్చని వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన, కెమికల్ రంగులు అద్దిన విగ్రహాలను వాడొద్దని సూచించారు. విగ్రహ మండపాల వద్ద డీజే సౌండ్ ఉపయోగించి సౌండ్ పొల్యూషన్ చేయకూడదని, బాణసంచా పేల్చి గాలిని కలుషితం చేయవద్దని అన్నారు. సహజ సిద్ధంగా పండుగ జరుపుకొని పర్యావరణాన్ని కాపాడుకోవాలని వివరించారు. బీమళ్ల సారయ్య, లక్ష్మయ్య, ఉమాదేవి తదితరులు ఉన్నారు.

కూరగాయల్లో పోషక విలువలు అధికం



కమలాపూర్ : అన్నప్రాసన చేస్తున్న సర్పంచ్



దామెర : మాట్లాడుతున్న ఎంపీపీ శంకర్

కమలాపూర్: గర్భిణులు, బాలింతలు పోషక విలువలు అధికంగా ఉండే ఆకు కూరలు, కూరగాయలు తీసుకోవాలని ఐసీడీఎస్ భీమదేవరపల్లి సీడీపీఓ స్వరూప సూచించారు. మండలంలోని శనిగరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే ఇంటి ఆవరణలో ఆకుకూరలు, కూరగాయల చెట్లు పెంచుకోవాలన్నారు. మండల కేంద్రంలోని 6వ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించి పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. సర్పంచ్ కట్కూరి విజయ ఆరు నెలలు నిండిన సిద్దార్థకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుక, హెచ్‌ఎం భారతిదేవి, అంగన్‌వాడీ టీచర్లు సువర్ణ, కవిత, పద్మలత, రాజేశ్వరి, రాణి, కరుణ, అనిత, పద్మకుమారి, పూర్ణిమ, రజిత, హెల్త్ సూపర్‌వైజర్ విప్లవ్‌కుమార్, పీఈటీ కృష్ణమూర్తి, ఆశ కార్యకర్తలు స్వర్ణలత, రేణుక, ఆయాలు సుశీల, గర్భిణులు, బాలింతలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

దామెర: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ కాగితాల శంకర్ అన్నారు. మండలంలోని వెంకటాపూర్‌లో శనివారం నిర్వహించిన పోషణమాసోత్సవంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, సామూహిక సీమంతాలు చేపట్టి ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ హాజరై మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం అధికంగా తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది అందించే సూచనలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ప్రాజెక్టు సీడీపీఓ భాగ్యలక్ష్మీ, సర్పంచ్ పున్నం రజితసంపత్, సూపర్‌వైజర్లు పద్మావతి, జంగం రాణి, జిల్లా ఉమెన్‌హబ్ కన్వీనర్ కల్యాణి, స్వర్ణలత, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ భిక్షపతి, అంగన్‌వాడీ టీచర్లు వాణి, శోభ, కోమల, జ్యోతి, ఫాతిమా, పుష్ప, వనజ, ఉదయ, రమ, సంధ్య, సరళ, గౌరి, ఏఎన్‌ఎం స్వరూప, ఆశ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

శాయంపేట : గర్భిణులు, తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలని వైస్ ఎంపీపీ రాంశెట్టి లతా అన్నారు. మండలంలోని వసంతాపూర్, గంగిరేణిగూడెం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం జాతీయ పోషనమాసోత్సవాన్ని పురస్కరించుకొని పౌష్టికాహారం, ఆకుకూరలపై అవగాహన కల్పించారు. ఆకు కూరలు, పోషక విలువలు కలిగిన ఆహర పదార్థలు తీసుకోవాలని సూచించారు. సర్పంచ్ శానం మంజుల, ఏఎన్‌ఎం రంజిత, అంగన్‌వాడీ టీచర్లు జయసుధ, వనమాల, కవిత, యూపీఎస్ హెచ్‌ఎం సంపత్ పాల్గొన్నారు.

చైర్మన్‌గా యాదవులనే నియమించాలి

హన్మకొండ: ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ పదవిని యాదవులకు కేటాయించాలని అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గిరబోయిన రాజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. హనుమకొండ గోకుల్‌నగర్‌లో యాదవ మహాసభ ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన యాదవులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారన్నారు. యాదవుల కులదైవమైన మల్లికార్జునస్వామికి సేవలు చేసే అవకాశం యాదవులకే కల్పించాలన్నారు. గతంలో కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ కురుమలకు ఇచ్చారని, ఐనవోలు దేవస్థానంలో కురుమలు హక్కుదారులుగా ఉన్నందున ఈసారి యాదవులకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అఖిల భారత యాదవ మహాసభ ఐనవోలు మండల అధ్యక్షుడు రాజారపు రాజు యాదవ్‌ను చైర్మన్‌గా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, జిల్లాకు చెందిన మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకుని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి యాదవులకు అవకాశం కల్పించాలని కోరారు. సమ్మయ్య యాదవ్, దేశబోయిన రవి యాదవ్, సాదం సునీల్ యాదవ్, గడ్డాల రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

విద్యుత్ అనుమతులు తప్పనిసరి

ధర్మసాగర్: వినాయక మండపాలు ఏర్పాటు చేసి నిర్వహకులకు విద్యుత్ వినియోగానికి అనుమతులు తీసుకోవాలని విద్యుత్‌శాఖ ఏఈ సుధాకర్ శనివారం ప్రకటనలో సూచించారు. విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా దరఖాస్తు చేసుకుని ఫీజు చెల్లించి అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఈ మేరకు 1000 వాట్స్ వరకు రూ. 1,560, 1000 నుంచి 1,500 వాట్స్‌లోడ్ వరకు రూ. 2,300, 1500 నుంచి 2000 వాట్స్ వరకు రూ. 3,020 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. 2 వేల వాట్స్ కంటే ఎక్కువ లోడ్ ఉంటే రూ. 3,020తో పాటు వెయ్యి వాట్స్‌కు అదనంగా 1,560 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అనుమతి లేకుండా ప్రధాన లైన్‌కు కొక్కేలు తగిలించి విద్యుత్ వాడొద్దని, మండపాల్లో నాణ్యమైన వైర్లను, స్విచ్‌లను వినియోగించాలని తెలిపారు. సమస్యలు ఎదురైతే విద్యుత్ ఉద్యోగులకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

నడికూడ: మండల పరిధిలో వినాయక మండపాల ఏర్పాటుకు సిద్ధమవుతున్న నిర్వహకులు విద్యుత్ వినియోగానికి అనుమతి తీసుకోవాలని ఏఈ విశ్వప్రసాద్ శనివారం ప్రకటనలో కోరారు. విద్యుత్‌శాఖకు దరఖాస్తు చేసుకొని విద్యుత్‌ను వినియోగించుకోవాలని సూచించారు. విద్యుత్ వినియోగానికి సంబంధించిన చార్జీల వివరాలను తెలుసుకునేందుకు మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఉపాధ్యాయుడిపై చర్య తీసుకోవాలి



పరకాల: ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న గీత కార్మికులు



ఆత్మకూరు : నిరసన తెలుపుతున్న గౌడ సంఘం జేఏసీ చైర్మన్, నాయకులు

పరకాల: ఆత్మకూరు మండలంలోని హౌజుబుజుర్గుపలి గ్రామంలో తాటిచెట్లను తొలగించిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌పై చర్య తీసుకోవాలని గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో గీతాకార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ సంఘం జేఏసీ చైర్మన్ బైరి రవికృష్ణ మాట్లాడుతూ.. తాటిచెట్లు నరికివేతతో గీతా కార్మికులు ఉపాధిని కోల్పోయారని అన్నారు. ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌పై ఎక్సైజ్‌శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరిగౌడ్, వరంగల్ ఉమ్మడి జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజుగౌడ్, జిల్లా కన్వీనర్ ఆముదాలపల్లి మల్లేష్‌గౌడ్, కో కన్వీనర్ కాసాగాని అశోక్ గౌడ్, ఆత్మకూరు ఎంపీపీ రంజిత్, జెడ్పీటీసీ రాజు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: మండలంలోని హౌజుబుజుర్గుపల్లి శివారులో కల్లు పారుతున్న 15 తాటిచెట్లను పెట్రోల్ పోసి ధ్వంసం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మండల శ్రీనివాస్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఉమ్మడి గౌడసంఘం జేఏసీ చైర్మన్ బైరి రవికృష్ణగౌడ్ డిమాండ్ చేశారు. తాటివనం వద్ద గౌడసంఘం నాయకులు శనివారం నిరసన తెలిపారు. ఎక్సైజ్ అధికారులు శ్రీనివాస్‌పై కేసు నమోదు చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. చెట్లు ధ్వంసం చేసిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరిగౌడ్, జిల్లా గౌడసంఘాల కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజుగౌడ్, జేఏసీ వైస్ చైర్మన్ మల్లేశ్‌గౌడ్, కోకన్వీనర్ కాసాగోని అశోక్‌గౌడ్, ఎంపీపీ మార్క సుమలత రజనీకర్‌గౌడ్, జెడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజుగౌడ్, కటాక్షపూర్ సర్పంచ్ మచ్చిక యాదగిరిగౌడ్, ఉపసర్పంచ్ గుండెబోయిన లావణ్య బాలకృష్ణగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



ఎంపీటీసీని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ

ధర్మసాగర్: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ జాలిగపు వనమాలసారయ్య బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో శనివారం బీఆర్‌ఎస్‌లో చేరగా కడియం కండువా కప్పి ఆహ్వానించారు. వెంట వచ్చిన 20 మందికి బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్సీ సాదరంగా ఆహ్వానించారు. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని ఆయన సూచించారు. కష్టపడిన కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు దంతూరి చంద్రశేఖర్, బొడ్డు ప్రదీప్ కుమార్, కొలిపాక మల్లికార్జున్, చిర్ర రవీందర్, చట్ల రమేష్, దంతూరి బాలరాజు, మేడబోయిన సుధాకర్, లక్ష్మయ్యగౌడ్, శోభనవేణి కమలాకర్, కొట్టే ప్రవీణ్, నారబోయిన సమ్మయ్య, గాజ కుమారస్వామి, సారయ్య, రాజేష్, యాదగిరి, అబ్రవేణి నాగరాజు, చిలుక

జిల్లా స్థాయి పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు



సర్టిఫికెట్లతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

దామెర: మండలంలోని ఒగ్లాపూర్ సమీపంలో గల మహాత్మజ్యోతిబా పూలే పాఠశాల, కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్ చాంపియన్ షిప్–2023 పోటీల్లో సత్తా చాటినట్లు పాఠశాల ప్రిన్సిపల్ యాదగిరి శనివారం తెలిపారు. హనుమకొండ జేఎన్‌ఎస్‌లో నిర్వహించిన అథ్లెటిక్ పోటీల్లో బహుమతులు గెలుపొందినట్లు తెలిపారు. అండర్ 18 లో లాంగ్‌జంప్ మొదటి స్థానం, 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం, 200 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయస్థానంలో ఎం. ప్రణయ్ రాణించినట్లు తెలిపారు. అదే విధంగా ఎల్. భరత్ 400 మీటర్ల ద్వితీయ, 800 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో గెలుపొందినట్లు తెలిపారు. ఏ. ప్రభాస్ 800 మీటర్ల లో మొదటి, 300 మీటర్లలో తృతీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. అండర్ 16లో కె. అభిలాష్ 800 మీటర్లలో మెదటి, 200 మీటర్లలో మెదటి బహుమతి సాధించినట్లు తెలిపారు. ఏ. విద్యాసాగర్ 200 మీటర్లలో ద్వితీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. కే. రవి జావెలిన్‌త్రోలో ద్వితీయ బహుమతి సాధించినట్లు వెల్లడించారు. ఎస్. గణేష్ లాంగ్‌జంప్‌లో మొదటి, 100 మీటర్ల పరుగు పందెంలో తృతీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈ. శివ డిస్క్‌త్రోలో మొదటి బహుమతి, ఎల్. హర్షన్‌యాదవ్ 100 మీటర్లలో తృతీయ, జావలిన్‌త్రోలో తృతీయ బహుమతి, ఎం. కార్తిక్ డిస్క్ త్రోలో తృతీయ బహుమతి, వీ. సాయి తేజ 100 మీటర్లలో ద్వితీయ బహుమతి, అండర్ 14లో కే. సాయికుమార్ 100 మీటర్లలో, 200 మీటర్లలో, లాంగ్‌జంప్‌లో మొదటి, 600 మీటర్లలో తృతీయ బహుమతి సాధించినట్లు పేర్కొన్నారు. జి. శివచరణ్ 100మీటర్లలో మొదటి బహుమతి, బి. గణేష్ షాట్‌పుట్‌లో ద్వితీయ, జావలిన్ త్రోలో మొదటి బహుమతి సాధించినట్లు వెల్లడించారు. గెలుపొందిన విద్యార్థులను పీఈటీ శ్రీనాథ్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న విష్ణుఅన్న యువసేన నాయకులు

దామెర: సామాజిక సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్, సూర్యట్రస్ట్ చైర్మన్ గజ్జి విష్ణు అన్నారు. దుర్గంపేట్ ఎస్‌ఎస్‌ఆర్ కన్వెన్షన్‌హాల్‌లో గజ్జి విష్ణు అన్న యువసేన నియోజకవర్గ స్థాయి కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కచ్చకాయల క్రాంతి, ప్రధానకార్యదర్శిగా మచ్చ రాజేష్, కోశాధికారిగా అన్న ప్రశాంత్, కార్యదర్శిగా సూత్రపు వినోద్, ప్రచార కార్యదర్శిగా మందపెల్లి ప్రశాంత్, సహాయ కార్యదర్శిగా సంతోష్, సంయుక్త కార్యదర్శిగా అనుముల ప్రశాంత్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా దొగ్గెల వినయ్, కార్యవర్గ సభ్యులుగా గుర్రం అశోక్, అరవింద్, కోగిల శ్రీకాంత్, కొయ్యడ గణేష్, నవీన్, నరేష్, నాగరాజు, రంజిత్, నాని, నారాయణ, రణధీర్, క్రాంతిలను ఎన్నుకున్నారు. సామాజిక సేవా కార్యక్రమల్లో యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు.

11 మంది పేకాటరాయుళ్ల అరెస్టు



పేకాటరాయుళ్లను అరెస్టు చేసిన పోలీస్‌లు



నగదుతో పాటు బైక్‌లు, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

పరకాల: నడికూడ మండలం ధర్మారం శివారులో పేకాడుతున్న 11 మందిని అరెస్టు చేసి రూ.43,100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పరకాల సీఐ వెంకటరత్నం తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన శనివారం వెల్లడించారు. ధర్మారం శివారులో కొందరు వ్యక్తులు మూడు ముక్కలాట ఆడుతున్నారని ఎస్సై శివకృష్ణకు సమాచారం అందిందని, దీంతో పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో 11 మంది పట్టుబడినట్లు తెలిపారు. అరెస్టు అయిన వారిలో గండి శ్రీధర్, పిట్టల కృష్ణ, గంధ్రకోట రాజు, మోట్టి రాజేంద్రప్రసాద్, బోయిని రాజేందర్, ఎండి గౌస్‌పాషా, బోయిని గణేష్, అంబి నాగరాజు, బోయిని సురేందర్, పల్లెబోయిన నరేష్, ఆలేటి రాజు ఉన్నట్లు వివరించారు. వారి నుంచి రూ.43,100 నగదుతో పాటు నాలుగు బైక్‌లు, ఎనిమిది సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఎస్సై శివకృష్ణ, పోలీసు కానిస్టేబుళ్లు డి.దేవేందర్, డి.నాగరాజు, కె. నాగరాజు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్‌ను సన్మానించిన కలెక్టర్



సర్పంచ్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాక్

ఆత్మకూరు: రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందుకున్న ఆత్మకూరు గ్రామసర్పంచ్ పర్వతగిరి రాజును హనుమకొండలోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం కలెక్టర్ సిక్తాపట్నాయక్ సన్మానించారు. గ్రామపంచాయతీని మరింత అభివృద్ధి పథంలో నడపించాలని సూచించారు. డీఆర్‌డీఓ శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ చేతన్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.